క్లుప్తంగా

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

సమస్యాత్మక పోలింగ్ కేంద్రం పరిశీలించిన జిల్లా ఎస్పీ తుషార్‌డూడి

గుంటూరు రూరల్: నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రత్తిపాడు నియోజకవర్గ సమస్యాత్మక గ్రామం బుడంపాడులోని పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పర్యటించి ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలను, బందోబస్తుకు సంభందించిన విషయాలను అధికారులకు వివరించారు. పాఠశాల చుట్టు పక్కల నివాసం ఉంటున్న ప్రజలతో మాట్లాడి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీసులకు సహకరించాలని కోరారు. పోలింగ్ కేంద్రం పరిశీలించి, చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. బారికేడ్లు ఏర్పాటు, ఓటర్ల రాకపోకలు, పార్కింగ్, ట్రాఫిక్ తదితర విధివిధానాలపై క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేసారు. పోలింగు రోజున పోలింగు కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఓటు హక్కు వినియోగించుకునే వారు తప్పా ఇంకెవ్వరూ ఉండకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వేసవిలో పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు, మౌలిక సదుపాయాల గురించి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. గత ఎన్నికల సమయంలో పోలిక కేంద్రంలో జరిగిన ఘటనలు దృష్టిలో ఉంచుకుని ఎన్నికల రోజు ముందస్తుగా పోలీసులు తీసుకునే చర్యలను అధికారులకు సూచించారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లు సమాచారం తెలిస్తే సి–విజిల్ యాప్ ద్వారా, (లేదా) టోల్ ఫ్రీ నంబరు 112 లకు లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయవచ్చని ప్రజలకు తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి మనోజ్ హెగ్డే, నల్లపాడు పోలీస్ స్టేషన్ సిఐ నరేష్‌కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

మలినేనిలో విజయోత్సవ్ -2024



ప్రత్తిపాడు: వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటలోని మలినేని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం విజయోత్సవ్ 2024 పేరుతో ప్లేస్‌మెంట్ డేను నిర్వహించారు. ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న 370 మంది విద్యార్థినులకు వివిధ కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభించిన నేపథ్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీదర్ బాబు హాజరై విద్యార్థులకు సూచనలు, సలహాలందించారు. కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్లుతో కలిసి ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సన్మానించారు.కార్యక్రమంలో కళాశాల ప్లేస్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ కె. శ్వేత, ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు, డైరెక్టర్ దేవిరెడ్డి శ్రీనివాసకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాగ మల్లేశ్వరరావు చిరస్మరణీయుడు

గుంటూరు ఎడ్యుకేషన్: ఉపాధ్యాయుడిగా అభ్యుదయ భావాలను కలిగిన నాగ మల్లేశ్వరరావు లోటు తీరనిదని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ పేర్కొన్నారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యదర్శిగా పని చేసి కోవిడ్‌తో మృతి చెందిన కె.నాగ మల్లేశ్వరరావు తృతీయ వర్ధంతిని బుధవారం బ్రాడీపేటలోని సంఘ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే అభ్యుదయ భావాలను పుణికిపుచ్చుకున్న మల్లేశ్వరరావు ఉపాధ్యాయ ఉద్యమంలోనూ నిబద్ధతతో పని చేశారని కొనియాడారు. స్థానిక, జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక, రాజకీయ విధానాలను అధ్యయనం చేసి, తోటివారిని చైతన్యవంతులుగా తీర్చిదిద్దారని తెలిపారు. యూటీఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ నాగమల్లేశ్వరరావును ఆదర్శంగా తీసుకుని పని చేయడమే అసలైన నివాళి అని అన్నారు.

గ్రామాల్లో జోరందుకున్న ఎన్నికల ప్రచారం



తుమ్మల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



రేపల్లె పట్టణం 23వ వార్డులో ఎన్నికల ప్రచారం

రేపల్లె రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని రేపల్లె నియోజకవర్గంలోని రేపల్లె పట్టణం, రేపల్లె మండలం, నిజాంపట్నం, నగరం, చెరుకుపల్లి మండలాలలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా చేస్తున్నారు. జగనన్న సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలన్నా, గ్రామాలలోనే సచివాలయాల పౌరసేవలు అందాలన్నా, ప్రజలకు మంచి చేసే పాలనా సంస్కరణలు అమలు జరగాలన్నా జగనన్న ప్రభుత్వమే రావాలని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం తుమ్మల గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు గరికపాటి భానుకోటి, రేపల్లె పట్టణంలోని 23వ వార్డులో నాయకులు కృష్ణారెడ్డి, 8, 9, 10వ వార్డులలో బొలిశెట్టి సత్యనారాయణ, వీరెళ్ల అంజిబాబు, సింహాద్రి, కొండపల్లి వెంకటేశ్వరరావులు ఎన్నికల ప్రచారం చేశారు. బాపట్ల పార్లమెంటరీ అభ్యర్థి నందిగం సురేష్, రేపల్లె అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్‌లకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

- రౌడీ షీటర్లు, పాత నేరస్తుల కదలికలపై దృష్టి పెట్టాలి
- హోటళ్లు, లాడ్జీలపై నిరంతర నిఘా ఉంచండి
- వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ వకుల్‌జిందాల్

బాపట్లటౌన్: ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిరంతర నిఘా ఉంచాలని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికలపై బుధవారం జిల్లాలోని అధికారులతో ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు కేవలం నాలుగు రోజులు మాత్రమే గడువు ఉన్నందున అధికారులు, సిబ్బంది శక్తివంచన లేకుండా విధులు నిర్వహించాలన్నారు. వారికి కేటాయించిన కేంద్ర సాయుధ బలగాలను ఉపయోగించుకుంటూ సమస్యాత్మక గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పర్చాలన్నారు. ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే అవకాశం ఉన్నదని భావిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రౌడీషీటర్లు, పాతనేరస్తులు, అవాంఛనీయ ఘటనలకు పాల్పడే అవకాశం ఉన్న వారికి మరోసారి కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. జిల్లాలోకి ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ప్రవేశించి అవాంఛనీయ ఘటనలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. నిత్యం లాడ్జీలు, హోటళ్లలో తనిఖీ చేయాలని సరైన కారణం లేకుండా ఉండే వారి మీద తగిన చర్య తీసుకోవాలన్నారు. ఎన్నికల ముందు రోజు నుంచి పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన బ్యారికేటింగ్ ఏర్పాటు చేసుకోవాలని, సున్నపు లైనులు వేయించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి అభ్యర్థులకు మాత్రమే ప్రవేశం ఉంటుందని, వారితో వచ్చే అనుచరులను అనుమతించకూడదన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఈవీఎం బాక్సులు స్ట్రాంగ్ రూమ్‌కు చేరేవరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ ముగించాలన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకే రెడ్డి కులస్తుల మద్దతు

స్పష్టం చేసిన ఓరుగంటి రెడ్డి నాయకులు



ఎంవీ రాజుపాలెంలో సమావేశమైన ఓరుగంటి రెడ్డి నాయకులు

కర్లపాలెం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, వైఎస్సార్ సీపీకే తమ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని బాపట్ల నియోజకవర్గం పరిధిలోని ఓరుగంటి రెడ్డి నాయకులు ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, రెడ్డి సంఘం సీనియర్ నాయకులు చీరాల వెంకటేశ్వర రెడ్డి స్పష్టం చేశారు. కర్లపాలెం పంచాయతీ ఎంవి రాజుపాలెం శ్రీ బురకాయలంకమ్మ ఆలయ సమీపంలో బుధవారం రాత్రి ఓరుగంటి రెడ్డి సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీతారామిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ గతంలో మన రాష్ట్రంలో మహానేత వైఎస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను మంజూరు చేశారని చెప్పారు. ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డికే ఓరుగంటి రెడ్లంతా మద్దతుగా నిలిచేందుకు నిర్ణయించినట్లు వెల్లడించారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా కోన రఘుపతిని, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించేందుకు కృషి చేద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బుద్దాం సొసైటీ చైర్మన్ ఆట్ల రామచంద్రారెడ్డి, బాపట్ల రూరల్ వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, సీనియర్ నాయకులు చేజర్ల నారాయణ రెడ్డి, ఆట్ల నాగేశ్వరరెడ్డి, ఆట్ల పెద్ద శ్రీనివాసరెడ్డి, పోలిరెడ్డి, హరిబాబురెడ్డి, కృష్ణారెడ్డి, జయభారత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి మద్దతివ్వండి



ఐలవరంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో అశోక్‌బాబు తనయుడు శ్రీ తేజ, నాయకులు

భట్టిప్రోలు: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలు గుర్తించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు తనయుడు శ్రీ తేజ అన్నారు. బుధవారం ఐలవరంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి కరపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా వరికూటి అశోక్‌బాబు, నందిగం సురేష్‌లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ మాచర్ల హేమ సుందరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు మాచర్ల తులసీ రంగయ్య, గడ్డం శ్రీనివాసరావు, తాతా అశోక్, కర్రా కిషోర్, మాచర్ల వీరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించిన సీఎం జగన్ అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తించి అవి కొనసాగాలంటే మరో దఫా వైఎస్సార్ సీపీని గెలిపించాలని పలువురు నాయకులు కోరారు. వెల్లటూరులో మాజీ ఎంపీటీసీ సభ్యులు మోటూరి చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు దారావత్ కుమారిభాయ్ తదితరులు పాల్గొన్నారు.భట్టిప్రోలులో ఎంపీటీసీ సభ్యురాలు కొతరపు పద్మావతి, పంచాయతీ వార్డు సభ్యులు పెరికల శ్యామ్, అబ్దుల్ కరీమ్, వైఎస్సార్ సీపీ నాయకులు బండారు శ్రీనివాసరావు, సయ్యద్ నబీ, గాడల్లి దాసు, పీఎస్సార్ ప్రసాద్, మేడూరి వీరయ్య, దాసరి గోపాలరావు, ఎస్.మనోహర్, బండారు దిలీప్, తిరువీధుల వెంకటేశ్వర్లు, ఒగ్గి హనుమంతరావు, రాజా, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హోంమంత్రి తానేటి వనితపై దాడి అప్రజాస్వామికం



సమావేశంలో మాట్లాడుతున్న పుసులూరి జీవా

నెహ్రూనగర్: హోంమంత్రి తానేటి వనితపై దాడి అప్రజాస్వామికమని మాదిగ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర పుసులూరి జీవా పేర్కొన్నారు. బుధవారం నగరంపాలెంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్‌డీఏ కూటమికి, చంద్రబాబుకు మాదిగలంటే ఎంత ప్రేమో అర్థమౌతుందన్నారు. కూటమి నేతలు పలు రకాలుగా మాదిగలను ఇబ్బందులకు గురిచేస్తుంటే మందకృష్ణ మాదిగ దీనికి ఏ సమాధానం చెప్తారని ప్రశ్నించారు. అసలు మందకృష్ణకు మాదిగలు రాజకీయ బానిసలుగా ఉండాలని, ఏ మాదిగ అయిన ఎమ్మార్పీస్ నుంచి అసెంబ్లీకి పంపే ప్రయత్నం చేశావా అని ప్రశ్నించారు. నీకు ఎటువంటి స్వార్థం లేకపోతే ఎమ్మార్పిస్ తరుపున ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని అడిగివాడేవని.. కాని నీ స్వలాభం కోసం ఎమ్మార్పీస్‌ను ఎన్‌డీఏ కూటమికి తాకట్టు పెట్టావని మండిపడ్డారు. కూటమి ఆధ్వర్యంలో తెలుగుదేశం అధికారంలోకి రాకముందే రాష్ట్ర హోంమంత్రిపైనే దాడి జరిగితే.. ఇక అధికారం వస్తే సామాన్య మానవుడి పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చాన్నారు. ఆయన వెంట అసోసియేషన్ నాయకులు రాయపాటి రత్నం పాల్గొన్నారు.

ఐటీఐలో 10లోగా పేర్లు నమోదు చేసుకోవాలి

తెనాలి రూరల్: ప్రభుత్వ/ప్రైవేటు పారిశ్రామిక శిక్షణసంస్థ (ఐటీఐల్లో) ఆగస్టే 2024 విద్యా సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ నెల 10వ తేదీ సాయంత్రంలోగా తమ పేర్లను నమోదు చేయించుకోవాలని తెనాలి ఐటీఐ ప్రిన్సిపల్, జిల్లా కన్వీనర్ రావి చిన వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో లేదా తెనాలి జగ్గడిగుంటపాలెంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణసంస్థ, గుంటూరు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణసంస్థలలో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రాల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో అభ్యర్థులు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పేర్లు నమోదు చేసుకుని, సర్టిఫికెట్లు వెరిఫికేషన్ పూర్తి చేయించుక్కు అభ్యర్థులే జూన్ నెలలో జరిగే కౌన్సెలింగ్‌కు అర్హులన్నారు.

సత్యానికి ధర్మానికి నిదర్శనమే శ్రీరామచంద్రుడు

నగరంపాలెం: స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై మూడు రోజులపాటు నిర్వహించిన 'సంక్షిప్త రామాయణం' ధారావాహిక ప్రవచనం బుధవారంతో ముగిసింది. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు కేవీ కోటేశ్వరరావు ప్రసంగిస్తూ నారదుల వారు వాల్మీకి మహామునికి వంద శ్లోకాలతో అందించినదే సంక్షిప్త రామాయణం అన్నారు. మానవుడు నిత్యం వేదాధ్యానం చేయాలన్నారు. తద్వారా పొందిన జ్ఞానాన్ని ముందు తరాలకు అందించాలని పేర్కొన్నారు.

సాహితీ ఆణిముత్యం రవీంద్రనాథ్ ఠాగూర్

లక్ష్మీపురం: భారతీయ సాహితీ తేజాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు రవీంద్రనాథ్ ఠాగూర్ అని, మన దేశానికి తొలి నోబుల్ పురస్కారాన్ని అందించిన ఘనత ఆయనదేనని సీనియర్ గాయకుడు, విశ్రాంత అధికారి డి.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఠాగూర్ జయంతి బుధవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రచయితగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా గొప్ప మానవతా వాదిగా ఠాగూర్ చరిత్రలో నిలిపోయారన్నారు. సంస్థ కార్యదర్శి కొండాశివరామిరెడ్డి, సంగీత విద్వాంసుడు పి.మొగిలి మాట్లాడారు.

మంత్రిపై దాడి అమానవీయ చర్య

నెహ్రూనగర్: హోంమంత్రి తానేటి వనితపై దాడి అమానవీయ చర్య అని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. బుధవారం కాకాని రోడ్డులోని సంఘ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తూర్పు గోదావరిలో నల్లజర్లలో పర్యటిస్తున్న ఆమెపై కొందరు దాడి చేయడం బాధాకరమన్నారు. ఒక దళిత మహిళపై ఈ విధంగా దాడి చేయడం సిగ్గుచేటన్నారు. దేశంలో అన్ని మారుతున్నాయి కాని దళితులపై దాడులు మాత్రం తగ్గడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ల్యాప్‌టాప్ చోరీ

గుంటూరు ఈస్ట్: ల్యాప్‌టాప్ చోరీకి గురైన ఘటనపై పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. బ్రాడీపేట 4/10వ లైనులోని మానస హాస్టల్‌లో ఎం.కిరణ్‌కు సంబంధించిన ల్యాప్‌టాప్ బుధవారం చోరీకి గురైంది. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు అన్నదానం

తెనాలి రూరల్: పట్టణానికి చెందిన శ్రీ శివలింగేశ్వర భక్త బృంద సేవా సమితి ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ వద్ద బుధవారం పేదలకు అన్నదానం చేశారు. రజక సంఘ అధ్యక్షుడు, వైయస్సార్‌సీపీ నాయకుడు పెసర్లంక రమణ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వైయస్సార్ సీపీ నాయకులు, సేవా సమితి సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పరోపకారంతోనే జన్మ సార్థకత

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య



హెన్రీ డ్యూనాండ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సభ్యులు

రేపల్లె రూరల్: ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య అన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సేవే మార్గంగా ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో సేవలు అందించి పేదలను ఆదుకున్న జాన్ హెన్రీ డ్యూనాండ్ జన్మదినాన్ని నేడు రెడ్‌క్రాస్ సొసైటీ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. మానవత్వం, సేవాతత్పరతతో నిస్వార్థ సేవలను అందించటంలో సొసైటీ ముందుంటుందని అన్నారు. నేటికి డ్యూనాండ్ అడుగు జాడల్లో నడుస్తూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు అందిస్తున్నదన్నారు. అనంతరం మహేష్ బాబు అనే తలసీమియా వ్యాధిగ్రస్తుడికి నూతన వస్త్రాలు, డ్రైఫ్రూట్స్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచి కార్యనిర్వాహక కమిటీ సభ్యులు మోపిదేవి వెంకటేశ్వరరావు, గురు ప్రసాద్, ధూళిపాళ్ల వాసు, అడుసుమల్లి ప్రభాకర్ రావు, సయ్యద్ కరిముల్లా, సత్య ప్రసాద్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ రక్తనిధి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25" September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **ASHOK BABU VARIKUTI,**
H.No.6-176, Sivalayam Vedi, Kuchipudi Village,
Amruthalur Mandal, Bapatla District, Andhra Pradesh - 523213

Name of political party : **YUVAJANA SHRAMIKA RYTHU CONGRESS PARTY (YSR Congress Party)**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **GENERAL ELECTIONS - 2024**

*Name of Constituency : **89, VEMURU ASSEMBLY CONSTITUENCY (SC)**

I, **ASHOK BABU VARIKUTI** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) PENDING CRIMINAL CASES

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	NIL	NIL	Pending	FIR No.- 53/2024 of Amruthalur PS, 505(2), 171-C (2) (a) r/w 171-F IPC, 123 (2) (a) (i) RPA 1951
2.	1st Junior Civil Judge, Podili	CC No 166/2018 of Marripudi P.S	Pending	FIR No. - 12/2018 of Marripudi P.S., 143, 341, 186, 188 of IPC R/W.149 of IPC
3.	2nd Additional Junior Civil Judge, Kandukur	CC NO 328 OF 2019	Pending	FIR No. 102/2018 of Kondepi PS, Sec 143, 188 R/W 34 IPC
4	The VII Additional District and Session Judge Ongole	SC.SPL 20 of 2022 Tangutur PS	Pending	FIR No. - 192/2018 of Tangutur PS,143,147,148, 324,506 R/W 149 IPC 3(1)(R)(S), 3(2) (Va) (PoA) SC, ST Act
5	6-JMFC, SPL.MOBILE COURT, Ongole.	CC No 489/2020 of Tangutur P.S	Pending	FIR NO. 167/2017 of Marripudi P.S.,Sec 143, 341, 186, 506 R/W.149 of IPC
6	1st Junior Civil Judge	Cirem No 274/2015 of Piduguralla Ps	Pending	FIR No. - 221/2014 Piduguralla PS, 420 and 506 IPC
7	Spl. JFCM, for Railways, Nellore	STC No.2832/2018	Sentenced to pay fine of Rs.4,500/- for the offence U/Sec.145(b), 146,147 &174(a) Railways Act. The fine amount of Rs.4,500/- was paid on 07-01-2019 i.e., on the date of order of the above Court	Sec 145(b), 146, 147 & 174(a) of Railways Act

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl. No.	Name of the Court &date(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- **ASHOK BABU VARIKUTI**